కథ

# వెలుగు రేఖ

— ఇంద్రగంటి జానకీబాల

వాహిని అంతవరకు అక్కకోసం ఎదురు చూసి చూసి, చివరికి కాస్తంత విసుగుచెందింది, తను నిరుత్సాహ పడిపోకూడదని, చాపవేసి తంబుర తెచ్చి పెట్టుకుంది. 'గాన భాస్కరం' పుస్తకం తెచ్చుకుంటూ తను కృతులు రాసుకున్న పుస్తకం కూడా పెట్టుకుని కూర్చుంది.

నెమ్మదిగా తంబురా తీగెలు మీటింది. పంచమం సరిగ్గాలేదు. కళ్లు మూసుకుని తీగెలు శ్రుతిచేస్తూ ఆలోచనలో పడింది. కచ్చేరీ ఇంకా ఇరవై రోజులే వుంది. తను ఎంత సిద్ధంగా వున్నా, అక్క ఎంత క్షుణ్ణంగా సాధన చేసి వున్నా, ఇద్దరూ కలిసి పాడటం అనేసరికి ఇద్దరికీ మంచి అవగాహన వుండాలి ఒకరితో ఒకరు కలిసి పోవాలి. ఒక్కొక్కసారి ఒకరినొకరు అనుసరించాలి. పోటీ కనబరుస్తూనే కలిసి పాడాలి – శ్రోతల్ని తమతో లాక్కుపోవాలి.

అన్ని తీగెలూ చక్కగా శ్రుతిలో మోగుతున్నాయి. కొంతసేపు తంబుర మీటుతూనే వుండిపోయింది వాహిని. నెమ్మదిగా 'సా' అంటూ కళ్లు మూసుకుని తంబురలో గొంతు కలిపింది. ఏవేవో ఆలోచనలు మనసులో కదులుతూ, ఏవో దృశ్యాలు మెదులుతున్నాయి. – 'పా' అంటూ ఏకాగ్రతతతో అర నిముషం పంచమంలో నిలిచి వుండిపోయింది. పై షడ్జమం దగ్గరకెళ్లి మరో నిముషం గొంతు నిలిపింది. నెమ్మదిగా కంఠంలో వుండే, గన తగ్గి తీగెలా అది తంబుర శ్రుతిలో లీనమైపోయింది. సరిగ్గా అప్పుడే తలుపు చప్పుడైంది. కళ్లు తెరిచి చూసిన వాహినికి లోపలికి అడుగుపెడ్తూన్న వర్షిణి కనిపించింది. ఆమె ముఖం బాగా వాడిపోయి, నల్లగా మాడి పోయినట్లుంది. చటుక్కున అక్కను చూసి నవ్వను కూడా నవ్వలేకపోయింది వాహిని.

వస్తూనే వర్షిణి కుండలో నీళ్లు ముంచుకుని గటగటా తాగేసి కొంగుతో ముఖం తుడుచుకుంటూ చెల్లెలి పక్కనొచ్చి కూర్చుంటూ చేతిలో వున్న బ్యాగ్ ఓ పక్కన పడేసింది.

ఇద్దరూ కొంతసేపేం మాట్లాడుకోలేదు. తంబురా తీగెలు మంద్రంలో, మధురంగా మోగుతూనే వున్నాయి.

"కాస్త కాఫీ కలపనుటే..." అంది వాహిని.

"ఊ..."అంది అక్క.

లోపలికెళ్లి కాఫీ కలుపుతూ ఆలోచనలో పడింది. ఇంత అలసటగా వున్న అక్కతో సంగీత సాధన ఎలా మొదలు పెట్టాలి? అసలు అక్క ముఖం చూస్తే, తనకున్న ఉత్సాహం కూడా నీరుగారి పోయింది. అయినా ఏమైందీ దీనికి? కేవలం వుద్యోగానికి వెళ్లడం వల్లనేనా? లేక లోపలేమైనా బాధ వుందా?

కాఫీగ్లాసు అందిస్తూ "ఇరవై అయిదున ప్రోగ్రాం కన్ఫాం అయింది. మనం ప్రాక్టీసు మొదలు పెట్టాలి." అంది.

వర్షిణి కాఫీ అందుకుని ఏం మాట్లాడకుండా నెమ్మదిగా కొంచెం తాగి "అమ్మయ్య కాఫీ చాలా బాగుందే – పంచదార కరక్ట్‌గా వేశావు" అంది.

తను మాట్లాడిన దానికి సమాధానమివ్వకుండా మాట మార్చిన అక్కను చూసి కొంచెం ఆశ్చర్యపోయినా, మూడ్ మార్చుకోవడానికి ప్రయత్నం చేస్తోందని అర్థం చేసుకుంది.

** ** **

దేవరకొండ రామచంద్రశర్మ గారికి ఆ చుట్టు పక్కల మంచి సంగీత విద్వాంసులుగా పేరుంది. ఆయన పెద్ద పెద్ద కచేరీలు చేసి జాతీయ స్థాయిలో పేరు గడించక పోయినా ఆ చుట్టు పక్కల ఎవరి నోట శాస్త్రీయ సంగీతం గురించి మాటలు వచ్చినా మొదటగా శర్మగారి పేరు చెప్పుకుంటారు. ఏ చిన్న ఉత్సవం జరిగినా ఆయనొక అరగంటైనా పాడకుంటే విడిచిపెట్టరు. అంతకంటే ఆయనకు మంచి గురువుగా, సంగీత శాస్త్రాన్ని క్షుణ్ణంగా తెలుసుకున్న పండితునిగా పేరుంది. ఆయన ఇంట్లో స్థాపించిన 'స్వరార్ణవం'లో ఎందరో పిల్లలు వచ్చి సంగీతం నేర్చుకుంటూ వుంటారు. ఆయనకు నలుగురాడ పిల్లలు. ఒక్కడే చివరిగా మగపిల్లవాడు. ఆడ పిల్లలు నలుగురూ చక్కగా పాడతారు. చివరి ఇద్దరూ మరీ గొప్పగా పాడగల సామర్థ్యమున్నవారు. వాళ్ల కంఠాలు కూడా శ్రావ్యంగా వుంటాయి. ఇద్దరూ కలిస్తే, అందరూ ఆశ్చర్య చకితులై వినేలా పాడేయగలరు. శర్మగారు తన కూతుళ్ల ప్రతిభ గుర్తించి వారికి మంచి శిక్షణ కూడా యిచ్చారు. ఆడపిల్లలు నలుగురికీ సంగీత రాగాల పేర్లు పెట్టి నలుగురిలో గర్వంగా చెప్పుకుంటూ వుంటారు. పెద్దమ్మాయి, భైరవి, రెండో పిల్ల కళ్యాణి సంగీతంలోనే డిప్లమోలు చేసి ఉద్యోగాలు చేసుకుంటూ పెళ్లిళ్లు చేసుకుని సుఖంగానే కాపురాలు చేసుకుంటున్నారు.

మూడో అమ్మాయి అమృత వాహిని, నాలుగో అమ్మాయి అమృత వర్షిణి చిన్నప్పటి నుంచీ కలిసి ప్రోగ్రాములివ్వడంలో శిక్షణ పొంది అమృత సిస్టర్స్‌గా పేరూ, డబ్బూ సంపాదించటం నేర్చుకున్నారు. వీళ్లమీద శర్మగారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వీళ్లని సూరమంగళం సిస్టర్స్ లాగా, బొంబాయి సిస్టర్స్ లాగా, రాధా- జయలక్ష్మి లాగా ఇంకా ఎంతో గొప్పగా తయారు చెయ్యాలని ఆయన జీవితాశయం.

తండ్రి ఆశకు అనుగుణంగా ఆ అక్కా చెల్లెళ్లు అత్యంత ఉత్సాహంగా సంగీత సాధనలో లీనమైపోయి వున్నారు. ఒక్కొక్కసారి వాళ్లు అన్నంకన్నా, నీళ్ల కన్నా సంగీతమే ముఖ్యంగా మెలుగుతూ వుంటారు.

అ2లాంటి సమయంలో వారిలో పెద్దపిల్ల అమృత వర్షిణిని ఏరికోరి పెళ్లి చేసుకోవడానికి కృష్ణమూర్తి వచ్చాడు. శర్మ గారికి అప్పుడే కూతురి పెళ్లి చేయడం ఇష్టం లేకపోయినా, భార్యా, పెద్ద కూతుళ్లూ పంతం పట్టుకుని కూర్చుంటే ఒప్పుకోక తప్పింది కాదు.

కృష్ణమూర్తి బ్యాంకులో మంచి ఆఫీసరు హోదాలో వున్నాడు. సంగీతమంటే విపరీతమైన ఇష్టం. పాట వింటూ ప్రాణాలు విడవమన్నా విడుస్తానంటాడు. అమృత వర్షిణి పెళ్ళయినా, పాటకీ, కచ్చేరీలకి వెళ్లడానికి, సాధన చెయ్యడానికీ ఆమెకెలాంటి ఆటంకాలు వుండబోవనే హామీ మీదనే పెళ్లి జరిగింది.

వర్షిణి మెత్తని మనసున్న పిల్ల. కరుకుగా మాట్లాడలేదు. దేన్నీ పోట్లాడి సాధించుకోలేదు. ఆ విషయంలో వాహినికి వేగం ఎక్కువ. ఏం చెప్పినా ఖచ్చితంగా చెప్తుంది. దేనికీ జంకూ బొంకూ వుండదు. ఈ విరుద్ధ లక్షణాల వల్ల, వాళ్లు కలిసి పాట కచ్చేరీ చేసేప్పుడు చక్కగా బ్యాలన్స్ కుదిరి కచ్చేరీ రక్తి కట్టేది. ప్రతిభలో తేడా లేకపోయినా,



Illustration: AKBAR

దాన్ని ప్రదర్శించడంలో భేదం కనిపించటం వల్ల వాహిని ఎక్కువ ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

పెళ్లయినా ఇద్దరూ కలిసి ప్రోగ్రాములివ్వడం సహజంగానే జరుగుతూ వున్నాయి. ప్రోగ్రాము పూర్తవగానే వర్షిణీ కంటే వాహినికి ఎక్కువ అభినందనలు రావడం – ఎక్కువ మంది వచ్చి పలకరించటం మాట్లాడటం జరుగుతూ వుంటుంది. ఇది ముందు నుంచీ తెలిసిన కుటుంబ సభ్యులు సహజంగానే తీసుకున్నా కృష్ణమూర్తికి ఏదో లోపంలా బాధగా అనిపించేది.

కీర్తి రావడం విషయంలో నెట్‌వర్క్ వుండాలని ఆశించేవ్యక్తి కృష్ణమూర్తి. వర్షిణి మాత్రం తన పాట మీదే మనసు నిలుపుతుంది గానీ మరేం పట్టించుకోదు. భార్య కీర్తి తనది గానే భావించి, ఎవరికెక్కువ అప్లాజ్ వస్తోందో గ్రహించి ఒకటే బాధ పడటం మొదలు పెట్టాడు.

"పాట పాడేయగానే సరేనని కూర్చుంటే ఎలా? కాస్త ఉషారుగా నవ్వుతూ, వుండాలి" అంటూ మొదలు పెట్టేవాడు.

భర్త మాటలు, అందులోని భావం వర్షిణికి చిరాకుగా అనిపించేది. కానీ గట్టిగా ఎదిరించి మాట్లాడటానికి జంకుగా వుండేది. మనసులోని మాట కూడా భర్తతో నిర్భయంగా చెప్పకూడదనే సంస్కృతి ఆమెని కట్టిపడేసేది. ఏదో ఒకటి చెప్పి తప్పించుకునేది. కానీ అతని మాటలామెకి చాలా చికాకుగా అనిపించేవి.

కృష్ణమూర్తి విచిత్రమైన వ్యక్తి. ఇంట్లో పనంతా తనే చేసుకుపోయేవాడు. ఏమాత్రం విశ్రాంతిగా వర్షిణి కనిపించినా వూరుకునేవాడు కాదు. "అలా ఖాళీగా కూర్చోకపోతే సాధన చేసుకోరాదూ, పాట రాగంలో నీకంటే వాహిని చాలా బాగా వుంది." అనేవాడు. అలా అంటూ ఇంట్లో బట్టలు దగ్గర్నించీ ఉతికి ఆరేసేవాడు. వంటచేసి పెట్టేవాడు.

"పాట పాడేవాళ్లు లంగ్స్ శ్రమపడే పనులు

## తనయుడి అదృష్టం

సూపర్ స్టార్ కృష్ణకి అసలైన వారసుడిగా పరిచయం కాబోతున్న మహేష్ అదృష్టం ఎలాంటిదంటే, హీరోగా మొదటి చిత్రంలోనే అశ్వనీదత్ లాంటి దమ్మున్న నిర్మాత ద్వారానూ, రాఘవేంద్రరావు లాంటి కిక్కెక్కించ గల్గే దర్శకుడి ద్వారానూ పరిచయం కాబోతున్నాడు. దీంతో తెలుగు ఇండస్ట్రీకి మరొక వజ్రం లాంటి హీరో బాగా సాన పట్టించుకుని మరీ వస్తున్నాడని అందరూ అనుకుంటున్నారు.




చేయకూడదు" అంటూ బోధలు చేసేవాడు. పని మనిషి దగ్గర తనే వుండి పని చేయించేవాడు. ముసలితల్లికి అన్నం తనే వడ్డించే వాడు. ఆమెకు కావలసినవన్నీ తనే చూసేవాడు. చూసే వాళ్లకివన్నీ చాలా అపురూపంగా కనిపించేవి.

"వాడుట్టి పిచ్చి సన్నాసి. సంగీతమంటే వల్లమాలిన యిష్టం. అందుకే అడ్డమైన చాకిరీ చేస్తున్నాడు" అనేది తల్లి. ఆమెకి ఇంట్లో పని మగవాడు చేయడం చిన్నతనంగా వుండేది. ఆమె మాటలు వర్షిణికి బాధ కలిగించేవి. అతనేమో ఏదైనా చెప్తే వినేవాడు కాదు. తల్లి ఏదైనా అన్నట్టు తెలిసిందా, ఆమెని కాల్చుకు తినేసేవాడు. అతను లేనప్పుడు అత్తగారి దగ్గర కూర్చుని ఎన్నో కబుర్లు చెప్పి కన్న కూతురిలా ప్రవర్తించేది.

"వాడుట్టి మూర్ఖుడు వాళ్ల నాన్నలాగా – ఏదీ పట్టుకుంటే అదే – నేనేం అనుకోనులే – నువ్వు నాకేం చెయ్యటం లేదని" అనేది.

ఆ మాటలకి వర్షిణి ఆనందపడి పోయేది. మొగుడి దగ్గర కన్నా అత్తగారి దగ్గరే చనువుగా,



## అన్నల తర్వాత అక్కలు

జనంలో మారిన టేస్టుని పూర్తిగా డబ్బు చేసుకోవడం అనే విద్య మన సినిమా వాళ్ల దగ్గరే నేర్చుకోవాలేమో! అప్పట్లో అన్నల సినిమాని జనం బాగా ఆదరించే సరికి ఇక అంతా అన్నల మీద పడ్డారు. జనానికి అవి బోరు కొట్టగానే ఇప్పుడు సీతక్క, స్వర్ణక్క, సమ్మక్క–సారక్క అంటూ ఇలా అక్కల మీద పడ్డారు.

సుఖంగా ఫీలయ్యేది.

** ** **

రెండేళ్లలో పరిస్థితి చాలా మారిపోయింది. వర్షిణి ఒక పిల్లాడికి తల్లయింది.

కడుపు – పురుడు – పిల్లాడు కాస్త బలహీనత – వీటి వల్ల వాహిని కంటే కొంత వెనుకబడింది. దానితో కృష్ణమూర్తి సాధింపు పెరిగి పోవడం మొదలైంది. వర్షిణి పాట తన పాటే నన్నట్లు, ఆమె పేరు తన పేరేనన్నట్లు, ఆమెకి చేజారి పోతున్న డబ్బు తనకే పోతున్నట్లు బాధపడిపోతూ, ఆమె కీర్తి ఏమాత్రం తక్కువ వచ్చినా సహించలేనట్లు, ఏదో ఒకటి చెయ్యాలంటూ లెక్చర్స్ యివ్వడం– సూటి పోటి మాటలతో అవమానించటం ఎక్కువై పోయింది. "సంగీతమంటే తపస్సండీ! అది ఉత్తినే ఈజీగా రాదండీ అంటూ అందరితో ఫిర్యాదు చేస్తున్నట్లు మాట్లాడ్డం మొదలెట్టాడు. "ఎలాగైనా వర్షిణికి శ్రద్ధ తక్కువ" అంటూ ముగించేవాడు. అతన్ని చూసి అందరూ అలాంటి మనిషి భర్తగా దొరకడం అదృష్టమనీ, అపురూపమనీ, కేవలం కళారాధన కోసమే అతను పుట్టాడనీ పొగిడేవారు. భార్య గురించి అంత శ్రద్ధ వహించేవారు అరుదని సర్టిఫికెట్ యిచ్చి వదిలేవారు. మరీ చనువున్నవారైతే వర్షిణితో "అతని మాట నీకు వేదవాక్కు సుమా" అని హితవు చెప్తేవారు.

వర్షిణి దగ్గర వీటికి సమాధానాలూ, సమర్థింపులు, వ్యతిరేకించటాలు – వేటికీ మాటలుండేవి కావు. అతని మాటలు, చూపించే శ్రద్ధా చాలా కంపరంగా అనిపించేవి. కానీ ఎవరితోనూ చెప్పను కూడా వీలుండేది కాదు. కన్నతల్లి కూడా "ఏమన్నాడే అతను? సంగీత సాధన గురించేగా" అని కొట్టి పారేసేది.

ఇదే సమయంలో వాహినికి విడిగా కచ్చేరీల ఆఫర్లు చాలా వచ్చాయి. ఆమె తండ్రితో కలిసి

వెళ్లి పాడి రావడం, బాగా పేరూ, డబ్బూ వస్తూండటం కృష్ణమూర్తికి బెంగగా అనిపించేది.

అప్పుడప్పుడు వాహిని పెళ్లి ప్రసక్తి యింట్లో వస్తూండేది. అప్పుడు శర్మ "వర్షిణి మొగుడు, మూర్తి ఎంతో మంచివాడు కనుక సరిపోయింది. దీనికలాంటి వాడు వస్తాడా అని నాకు బెంగగా వుంటుంది" అని వాపోయేవాడు.

వివాహం – కళ అనే రెండు విషయాలు ఎలా ముడి పెట్టాలో తెలీక ఆ పెద్దాయన తికమక పడేవాడు. పైగా వాహిని మంచి గుర్తింపు పొంది పైకి వస్తున్న ఆర్టిస్టు. ఇప్పుడు పెళ్లి అనేది పెద్ద మలుపు. అదెలాంటి మలుపవుతుందో చెప్పడం కష్టం.

వాహినికి పెళ్లి మీద ధ్యాసలేదు. అలాగని పెళ్లి చేసుకోకూడదనే గట్టి ఆలోచనా లేదు. బాగా పేరు ప్రఖ్యాతులు గడించాలని విపరీతమైన కోరిక వుంది. పాట పాడుకుంటూ కూర్చుంటే అన్నం, నీళ్లు అక్కరలేదనిపిస్తుంది. కానీ మగాడు లేకుండా ఆడదెలా, బతక గలదూ! అనే భయం కూడా ఆమెకుంది.

** ** **

"గణపతి ప్రార్థన నాట పాడదాం" అంది వాహిని.

"ఏం వాతాపి వద్దా"

"అబ్బ! ఎప్పుడూ అదేనా, నేను లిస్ట్ తయారు చేశాను. మన కచ్చేరీస్థాయి పెరగాలి."

వర్షిణి చెల్లెల్ని చూస్తోంది. కానీ ఆ కళ్లు గాజుకళ్లు. ఆ చూపులు శూన్య దృక్కులు.

"ఆట తాళ వర్ణం – నాట రాగం – పెద్ద రాగంగా శంకరాభరణం" ఇలా చెప్పుకుంటూ పోతోంది వాహిని. కొంత సేపటికి అక్క వినడం లేదని గ్రహించి "ఏమిటే..." అని దీర్ఘం తీసింది.

"ముఖారి వద్దా" అంది వర్షిణి.

వాహిని చేతిలో కాగితం విసిరికొట్టింది.

"నీకసలు ఇంట్రెస్ట్ లేదు" అంటూ చాపమీద వొరిగిపోయింది. అప్పుడు వర్షిణి కళ్లు వర్షించటం మొదలు పెట్టాయి. అక్కని చూసి బెంబేలు పడిపోయింది వాహిని. ఆమెని గట్టిగా పొదివి పట్టుకుని అక్కా! అక్కా! ఏమైందే. నీకు ఇంట్రెస్ట్ లేదన్నందుకే ఇంత ఏడుపా? అంటూ కుదిపేసింది.

వర్షిణి ఏడుపు మరీ ఎక్కువైంది గానీ తగ్గలేదు. ఆమె వెక్కిళ్లతో ఏడుస్తూనే వుండిపోయింది. ఏదో పెద్ద వ్యవహారమే వుందని గ్రహించి వాహిని అచేతనంగా అక్కవైపు చూస్తూండిపోయింది. ఒక అయిదు నిముషాలలా గుండెలు పగిలి పోయేలా ఏడ్చాక నిమ్మళించింది.

"వాహీ! తలుపు గట్టిగా వేసిరా" అంది. గొంతు, ముక్కూ మూసుకుపోయి మాట పెగలనట్టుగా వుంది.

వాహిని గుండె దడ దడ లాడిపోయింది.




# ఆంధ్రజ్యోతి

## సచిత్రవారపత్రిక

## ఫారం 4

**(8 వ నిబంధన చూడండి)**

### యాజమాన్యం తదితర వివరాలు

1. ప్రచురణ స్థలం :: ఆంధ్రా ప్రింటర్స్ లిమిటెడ్ విజయవాడ-10
2. ఎంతకాలానికొకసారి ప్రచురణ జరిగేది :: ప్రతి వారం
3. ముద్రాపకుని పేరు :: శ్రీ కానూరి జగదీష్‌ప్రసాద్
   జాతీయత :: భారతీయుడు
   చిరునామా :: పోస్ట్‌బాక్స్ నెం. 712, లబ్బీపేట, విజయవాడ-10
4. ప్రచురణకర్త పేరు :: పై విధంగానే
   జాతీయత :: ''
   చిరునామా :: ''
5. ప్రధాన సంపాదకుని పేరు :: పై విధంగానే
   జాతీయత :: ''
   చిరునామా :: ''
6. ఈ పత్రిక యజమానుల పేర్లు, చిరునామాలు మరియు మొత్తం పెట్టుబడిలో నూటికి ఒక వంతు కంటే ఎక్కువ వాటాలున్న భాగస్వాములు లేక వాటాదారులు:
   1. శ్రీ కె.మనోహరప్రసాద్, 8-2-674/బి/4, రోడ్ నెం: 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.
   2. శ్రీ కె.హరీష్‌చంద్రప్రసాద్, రోడ్ నెం: 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.
   3. శ్రీ కె. రామకృష్ణప్రసాద్, రోడ్ నెం: 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.
   4. శ్రీమతి ఎం. రాధ, 93, ఎ.బి.I స్ట్రీట్, అన్నానగర్, మద్రాసు-600 040.
   5. శ్రీమతి సి.శాంతి, రోడ్ నెం: 2, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034.
   6. శ్రీ కె. జగదీష్‌ప్రసాద్, సూర్యభవన్, కోవెలమూడివారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ-520 002.
   7. మెస్సర్స్ యూనీ జాలీ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ లిమిటెడ్, ఫ్లాట్ నెం: 805, 8 వ ఫ్లోర్, మేకర్ ఛాంబర్ v, నారిమన్ పాయింట్, ముంబాయి-400 021.
   8. డాట్ పబ్లిషర్స్, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, లబ్బీపేట, విజయవాడ-520 010
   9. శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, రోడ్ నెం: 8, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034.
   10. ఆంధ్రా గ్రాఫిక్స్, పిచ్చయ్య స్ట్రీట్, లబ్బీపేట, విజయవాడ-520 010
   11. జయశ్రీ ఆర్ట్ పిక్చర్స్, ఫిల్మ్‌నగర్, హైదరాబాద్.
   12. ఎపిబిసి ప్రింటింగ్ ఇంక్స్ ప్రై. లిమిటెడ్, 3-4-480/3, బర్కత్‌పురా, హైదరాబాద్-500 027.
   13. శ్రీ పి. వెంకటరత్నం, పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ-520 010.
   14. శ్రీ పి.సూర్యనారాయణమూర్తి, పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ-520 010.
   15. జ్యోతి ప్రింటింగ్ ఇంక్స్ ప్రై. లిమిటెడ్, 3-4-480/3, బర్కత్‌పురా, హైదరాబాద్-500 027.

నేను (కానూరి జగదీష్‌ప్రసాద్) పైన పేర్కొన్న వివరములన్నీ నాకు తెలిసినంతవరకు వాస్తవమని ఇందుమూలముగా ప్రకటిస్తున్నాను.

**(సం.) కానూరి జగదీష్‌ప్రసాద్**

**తేదీ: 1-3-99** ప్రచురణకర్త సంతకం

అసలేమైందీ? బావ ఏమైనా అన్నారా? అతనేమం టాడూ? మహా అయితే మరో గంట సంగీత సాధన చెయ్యమంటాడు. దానికి తమా బాధ పడదుగా – మరేమిటి?

ఆలోచిస్తూనే తలుపు గట్టిగా వేసి కిటికీలు కూడా మూసి అక్క దగ్గరగా వచ్చి కూర్చుంది. వర్షిణి రెండు చేతులూ చెల్లెలి మెడ చుట్టూవేసి, ఆమె గుండెలమీద వాలిపోయి, నెమ్మదిగా, అతి నెమ్మదిగా గుస గుస లాడుతున్నట్లు వాహిని గుండెల్లో చలి పిడుగుల్లాంటి మాటలు చెప్పింది.

వాహిణికి ఒక్క క్షణం తనేం వింటోందో అర్థం కాలేదు. అది అర్థమవుతూ నెమ్మదిగా తాచుపాము విషం నరాల్లోకి పాకినట్లు బాధతో, భయంతో విలవిల్లాడి పోతూ అలాగే ఒరిగిపోయింది.

ఆమెని గట్టిగా పొదివి పట్టుకుని మళ్లీ వర్షిణీ కన్నీళ్ళు కారుస్తూ నిస్తేజంగా వుండిపోయింది.

** ** **

రామచంద్రశర్మ ఆ చీకటి గదిలో మంచం మీద పడుకుని ఆవేదన పడుతున్నాడు. డెబ్బై ఏళ్లు పైబడి, ఎంతో అనుభవం గడించాననుకునే అత నికి ఈ సమస్య భూతంలా ఎదుట నిలబడింది. ఇదేమంత కొత్త సమస్య కాదు. ప్రపంచంలో అనూహ్యమైనదీ కాదు. కానీ తన జీవితంలో తనే యిలాంటి ఒక ఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని అతననుకోలేదు. అతని గుండెలు గుబ గుబ లాడు తున్నాయి. ఎప్పటివో సంఘటనలు, అసహ్యాకరమైన జ్ఞాపకాలూ అతన్ని వెన్నాడుతున్నాయి.

అతను పదేళ్ల కుర్రాడుగా వున్నప్పుడు అమ్మని, పెద్దమ్మనీ నాన్న స్థంభానికి కట్టి చచ్చేట్టు కొట్టాడు. ఆనాటి విషయం పూర్తిగా అర్థం చేసుకోలేని శర్మ తల్లిని వాటేసుకుని ఏడ్చాడు. వయసు పెరిగే కొద్దీ చుట్టూ వున్న సమాజమే అన్నీ అర్థమయేలా విడమర్చి చెప్పుంది. పసి హృదయం బాధ పడు తుందని కానీ, భయపడుతుందని గానీ అది వెరవదు. అదేదో గుండెల మీద భారంగా, దాన్ని దించుకోవడమే కర్తవ్యంగా భావిస్తుంది కాబోలు.

రామచంద్రశర్మ తండ్రికి ఇద్దరు భార్యలు – ఇద్దరు అక్కా చెల్లెళ్ళు. అక్కగారికి పురిటి సమయంలో సహాయంగా వుండటానికి వచ్చిన మరదల్ని నోరు నొక్కి, అనుభవించి, తెల్లారి ఆ మరదల్ని తను ద్వితీయంగా స్వీకరించను న్నట్లు మామగారికి కబురు పంపిన ఘనుడు శర్మ తండ్రి. గంపెడు ఆడపిల్లలున్న తండ్రి ఒక్క పిల్లకి మాత్రమే పెళ్లి చేయగలిగిన అర్భకుడు, జరిగిన అప్రతిష్టని ఎదురుగా చూసే శక్తిలేక, నోరు మూసుకుని రెండో కూతుర్ని కట్టబెట్టాడు. అంత వరకు ఎంతో ప్రేమగా వుండే ఆ అక్కాచెల్లెల్లు ఆనాటి నుంచి బద్ధ శత్రువులైపోయారు. అక్క గారి దెబ్బల్తో, తిట్లతో, శాపనార్థాలతో గడిచే

## సుస్మితా సేన్‌కి బుద్ధి వచ్చిందట

సినిమాల్లోకి వచ్చిన క్రొత్తలో తెలీక అన్ని నిజాలు మాట్లాడుతూ అందర్నీ నమ్మేసేదట. కానీ సంజయ్‌కపూర్‌తో వ్యవహారం బెడిసి కొట్టాక, డేవిడ్ ధావన్‌తో గొడవ పడ్డాక ఇక ఇప్పుడు విక్రమ్‌భట్ వదిలేశాక, ఇకముందైనా బుద్ధిగా ఉంటూ సినిమాలకోసమే తన సమ యాన్ని వినియోగించాలనీ నిశ్చయించుకుందట ఈ ఎత్తుపల్లాలు పెద్దగా లేని మాజీ విశ్వసుం దరి సుస్మితాసేన్.



తల్లి జీవితం మీద ఆమెకే మాత్రం ఆసక్తి లేదని శర్మ గ్రహించటానికి అతని పిన్న వయసే పెద్ద బుద్ధినిచ్చింది. నరకంలాంటి ఆ యింట్లో– సంగీత సరస్వతి మాత్రం సుస్వర రాగాలు తీస్తూ వుండేది. పెద్దావిడకి నలుగులు పిల్లలు చిన్నావిడకి ఇద్దరు పిల్లల్ని ప్రసాదించాడా పురుషోత్తముడు. చిన్నావిడ కొడుకు శర్మ అవమానాలతో పెరుగుతూనే అన న్యమైన సంగీత జ్ఞానాన్ని సంపాదించుకున్నాడు. తల్లి చక్కగా పాడుతూ కొడుక్కీ కూతురికీ అన్నీ నేర్పేది. అదే ఆమెకున్న ఒకే ఒకే మనఃశాంతి. శర్మ పక్కకి ఒత్తిగిల్లాడు. వెచ్చగా కన్నీరు చెంపల మీద దొర్లింది. ఆ కాలం వేరు. అప్పటి బ్రాహ్మణ కుటుంబాల దుస్థితి వేరు. పాండిత్యమెంత వున్నా, దాన్ని మించిన అహంకారం. కళని ఆరాధించటం వున్నా, పోషించేవారు లేక నిత్య దారిద్ర్యంతో, కోప తాపాలతో, అజ్ఞానంతో అలమటించిన ఆ తరంలో స్త్రీగా పుట్టితే, తనకంటూ ఒక మార్గం, తన ప్రతిభను ప్రకటించే వీలు ఎవ్వరికీ సాధార ణంగా వుండేవి కాదు. అన్నిటికీ మించి ఆర్థిక స్థితి అందర్నీ కృంగదీసి, పుట్టిన ప్రతీ ఆడపిల్లా చచ్చిపోతే బాగుండు ననుకునే కాలం. ఆనాటి పరిస్థితులు వేరు. ఇప్పటి పరిస్థితుల్లో మగవాడి బుద్ధిలో మార్పే వచ్చి వుంటే కృష్ణమూర్తి వాహినిని కూడా తనే పెళ్లాడుతాననీ, ఇద్దరూ అక్కా చెల్లెళ్లు ప్రేమానురాగాలతో, సంగీత రాగాలు మేళవించన చ్చుననీ, వారిద్దరి కెరీర్ తను చూసుకుంటాననీ అనగలిగేవాడు కాదు. అలాంటి వుద్దేశం వ్యక్తం చెయ్యడమే కాకుండా, వాహినే ఇష్ట పూర్వకంగా ఈ పెళ్లికి సిద్ధపడేలా చెయ్యమని వర్షిణి మీద ఒత్తిడి తీసుకు రావడం హత్య కంటే పెద్ద నేరం కదూ! వర్షిణి కుప్పకూలి పోయింది. వాహిని కంగారు పడిపోయింది. ఈ ప్రతిపాదన వెనుక వర్షిణికి బెదిరింపు కూడా వుంది. ఇదే కాకుంటే ఆమెని విడిచి పెట్టేస్తానని.

ఎవరో తలుపు నెమ్మదిగా తీసిన చప్పుడైంది. ఆ చప్పుడుతో బాటుగా కత్తిలాంటి ఒక వెలుగురేఖ లోపలికి వచ్చింది. ఎన్ని గంటలా చీకటిగదిలో పడుకున్నాడో అతనికే తెలీలేదు.

"నాన్నా!" తంబుర లోని మంద్ర తీగె కదిలి నట్లు– అవును. అది వర్షిణి గొంతు.

రామచంద్రశర్మ పక్కకి తిరిగి చూశాడు. అంత చీకటిలోనూ వర్షిణి సన్నని మెరుపు తీగెలాగా వుంది.

"నన్ను మీ శిష్యురాలిగా స్వీకరించండి. ఇంక నాకు సంగీతం తప్ప వేరే జీవితం వద్దు నాన్నా!" తలొంచుకుని అంది.

శర్మ లేచి కూర్చున్నాడు "చంటాడేడీ? " అన్నాడు నెమ్మదిగా –

"నాతో నేనేం తీసుకురాలేదు. కేవలం మీ కూతు రుగా వచ్చా"– వెంటనే ఆ తండ్రి ఏదో అనబోయి ఆగాడు. గుమ్మం దగ్గర తచ్చాడుతున్న వాహిని కనిపించింది.

"వాహీ! అక్కని జాగ్రత్తగా కనిపెట్టుకుని వుండు" అన్నాడు వాహిని లోపలికొచ్చింది. ఆ చీకట్లో కూడా ఆమె కళ్లు మెరుస్తున్నాయి.